రేపు ప్రత్యేక పూజలు

జగద్గిరిగుట్ట: శనివారం డివిజన్ పరిధి మగ్దూం నగర్‌లోని మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం లక్ష్మీ గణపతి హోమం, రుద్రాభిషేకం, చండీ హోమం అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని పేర్కొన్నారు.

ఔషధ పంపిణీ



జగద్గిరిగుట్ట: స్వర్ణామృతప్రాశన వల్ల పిల్లలలో మంచి జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, గ్రహణ శక్తి పెరుగుతుందని పంచగవ్య డాక్టర్ రాము రామానుజాచార్య అన్నారు. చింతల్, ద్వారకా నగర్‌లో గురువారం సుమారు 71 మంది 16 సంవత్సరాల లోపు పిల్లలకు వికాస తరంగిని సంస్థ ద్వారా స్వర్ణామృతప్రాశన మందులు పంపిణీ చేశారు.

ఉచిత వైద్య శిబిరం



పరీక్షలు నిర్వహిస్తున్న ఆసుపత్రి సిబ్బంది

జగద్గిరిగుట్ట: జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి నగర్, గిరి నగర్‌లో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పిటల్ సౌజన్యంతో ఈ వైద్య శిబిరం జరిగింది. పరీక్షలు చేసి అవసరమైన మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు తూటి విజయ్ కుమార్, సామాజిక వేత్త మధుబాబు చికిలే, భీమయ్య, శ్రీకాంత్ కట్టె, సందీప్ బల్లెం, ఆనంద్, డాక్టర్ అక్షయ్ కుమార్, డాక్టర్ నిరంజన్ రామన్, నాగ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గో బ్యాక్ మార్వాడీ నినాదం సరికాదు



నిజాంపేట్: గో బ్యాక్ మార్వాడీ నినాదం సరికాదని పలువురు అన్నారు. గురువారం ప్రగతినగర్‌లో మార్వాడీలతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. దేశంలో ఎక్కడైనా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. ఎవరో ఒకరిద్దరు చేసిన తప్పులకు ఒక సామాజికవర్గం మొత్తాన్ని నిందించడం తగదన్నారు. మన రాష్ట్రం నుంచి ఎంతో మంది వివిధ రాష్ట్రాల్లో, దేశాల్లో విద్య, ఉద్యోగం, వ్యాపారాల్లో ఉన్నారని అన్నారు. వారిని కూడా దృష్టిలో పెట్టుకుని మాట్లాడాలని సూచించారు. సమావేశంలో డాక్టర్ ఎమ్.ఆర్.ఎస్.రాజు, రచ్చ చక్రధర్, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మీ సుబ్బారావు, దాసి నాగరాజు, బాబు చౌదరి, శరవణ్‌లాల్, మోహన్‌లాల్, నిర్మల్, సూరజ్, బోలా రామ్, రాజారామ్, భరత్, షోలారామ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదాయం వచ్చినా అభివృద్ధికి కేటాయించరా?

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు భూములు అమ్ముకుని వందల కోట్లు సొమ్ము చేసుకుంటున్న ప్రభుత్వం కూకట్‌పల్లి అభివృద్ధికి మాత్రం ఒక్క పైసా నిధులు కూడా కేటాయించటం లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విమర్శించారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. హౌసింగ్ బోర్డు భూములను అమ్మడం ద్వారా ఐదు వేల కోట్ల రూపాయలు సేకరించడం లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. హౌసింగ్ బోర్డు భూములను అమ్ముకోవటం అక్రమమని, హౌసింగ్ బోర్డు ఏర్పడింది ఇల్లు లేని పేదలకు ఇల్లు కట్టించి ఇచ్చే లక్ష్యంతో మాత్రమేనన్నారు. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు భూములను అమ్మడం ద్వారా వచ్చే ఆదాయంతో కూకట్‌పల్లి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు నూతనంగా ఫ్లై ఓవర్ బ్రిడ్జీలు, రైల్వే అండర్ పాస్‌లు నిర్మించాలని డిమాండ్ చేశారు. హౌసింగ్ బోర్డు భూములను పార్కులు, ఆట స్థలాల కోసం కేటాయించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం భూములను అమ్ముకుని సొమ్ము చేసుకోవడం ద్వారానే నడుస్తుందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి వల్లే హౌసింగ్ బోర్డు భూముల ధరలు పలికాయని అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం భూములను అమ్మడం ద్వారా వచ్చే ఆదాయాన్ని కూకట్‌పల్లితో పాటు హైదరాబాద్ అభివృద్ధి పనులకు వినియోగించాలని డిమాండ్ చేశారు.

ట్రాఫిక్ తిప్పలు!

- ప్రధాన చౌరస్తాల్లో బారికేడ్లతో వాహనదారులకు మరిన్ని కష్టాలు
- సుచిత్ర కూడలి వద్ద యూటర్న్ మూసివేత
- మూడు కిలోమీటర్ల అదనపు దూరం
- పోలీసుల అనాలోచిత నిర్ణయాలపై ప్రజల ఆగ్రహం



మేడ్చల్ ఆర్టీఏ కార్యాలయం వద్ద ట్రాఫిక్‌జాం

కుత్బుల్లాపూర్: ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం వల్ల నిత్యం వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కేవలం చలాన్లపైనే దృష్టి సారిస్తూ ట్రాఫిక్ విధులను పక్కన పెడుతున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అల్వాల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడ్చల్ ఆర్టీఏ కార్యాలయం వద్ద నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతున్న పట్టించుకున్న పాపాన పోలేదు. ఒకవైపు సర్వీస్ రోడ్డు, మరోవైపు జాతీయ రహదారి వెంట కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అవుతున్న పట్టించుకోకపోవడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జీడిమెట్ల గాంధీ విగ్రహం నుంచి అంగడిపేట్



సుచిత్ర సర్కిల్ వద్ద మూసివేసిన యూటర్న్

గ్రామం వరకు నిత్యం వాహనాల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో ఉదయం 10:30కు ఆర్టీఏ సేవలు ప్రారంభం కావడం.. ఆ సమయంలో వెళ్లే వాహనాలు ట్రాఫిక్ జామ్ లో ఇరుక్కుపోతున్నాయి. సంబంధిత ట్రాఫిక్ పోలీసులు అక్కడ విధులు నిర్వహించి ట్రాఫిక్‌ను క్లియర్ చేయాలి. కానీ కొంతమంది కానిస్టేబుళ్లు రోడ్డు పక్కన నిలిపిన వాహనాల ఫొటోలు తీయడమే పనిగా పెట్టుకుంటున్నారని విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసుల తీరు మారాలని కోరుతున్నారు.

సుచిత్ర చౌరస్తా వద్ద ..

కొంపల్లి నుంచి సుచిత్ర మీదుగా బోయిన్‌పల్లి వెళ్లేవారు అల్వాల్ నుంచి కొంపల్లికి వెళ్లేవారు. కుత్బుల్లాపూర్ నుంచి ఇతర ప్రాంతాలకు రాకపోకలు సాగించే వాహనదారులు చుక్కలు చూస్తున్నారు. ట్రాఫిక్ పోలీసుల అనాలోచిత నిర్ణయాల వల్ల నిత్యం వాహనదారులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి సుచిత్ర చౌరస్తా నుంచి నాలుగు వైపులా రాకపోకలు సాగిస్తూ వచ్చారు. బుధవారం ఆకస్మాత్తుగా సుచిత్ర కూడలి వద్ద బారీకేడ్లు ఏర్పాటు చేయడంతో కొంపల్లి నుండి వచ్చే వాహనాలు బోయిన్‌పల్లి డెయిరీ ఫార్మ్ వద్ద యూటర్న్ తీసుకొని కుత్బుల్లాపూర్‌కు వెళ్లాల్సి వచ్చింది. అదేవిధంగా ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు సైతం సుమారు మూడు కిలోమీటర్లు తిరిగి రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయంపై మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ పరిశీలన చేసి ఇదే తరహాలో ఉంచాలా?, వాహనదారులకు ఏమైనా ఇబ్బందులు ఏర్పడుతున్నాయా? అన్న విషయంపై అధ్యయనం చేసిన తర్వాత ఒక రూపకల్పన చేస్తామని పేర్కొంటున్నప్పటికీ వాహనదారుల ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఆకస్మాత్తుగా నిర్ణయాలు తీసుకొని వాటిని పాటించమని చెప్పడం పై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నవరాత్రి ఉత్సవాలకు సహకరించాలి



సీఐ సతీష్ కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

నిజాంపేట్: గణేష్ నవరాత్రి ఉత్సవాల విజయవంతానికి సహకరించాలని ఉత్సవ సమితి కార్పొరేషన్ కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం సీఐ సతీష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆన్‌లైన్‌లో పర్మిషన్లు అడిగేవారికి పర్మిషన్లు ఇవ్వాలని కోరారు. దానికి సీఐ సతీష్ కుమార్ సానుకూలంగా స్పందిస్తూ గణేష్ నవరాత్రులను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు చేపట్టే తనిఖీలకు సహకరించాలన్నారు. మండపాల నిర్వహణకు పోలీస్‌శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో భిక్షపతి యాదవ్, ప్రసాద్ రాజు, సుమన్‌రావు, సచిన్, త్రినాథ్, భూపాల్, సురేష్, సంతోష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

దూలపల్లి పీఏసీఎస్‌కు ప్రత్యేక స్థానం



విద్యార్థులకు కంప్యూటర్లు అందజేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ నరేందర్ రాజు

సుభాష్‌నగర్: దూలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధిలో తనకంటూ రాష్ట్రంలో ఒక స్థానం సంపాదించుకుందని చైర్మన్ గరిసె నరేందర్ రాజు అన్నారు. దూలపల్లిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సాధారణ కార్యవర్గ సమావేశం గురువారం కార్యదర్శి టి.కృష్ణ అధ్యక్షతన జరిగింది. బ్యాంకు ద్వారా మంజూరైన రూ.4.90 కోట్లు, ఎన్సీడీసీ ద్వారా మంజూరైన కోటి రూపాయలను రైతులకు, ఖాతాదారులకు అప్పుగా ఇచ్చి లాభాలబాట తీసుకురావాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. సంఘ సభ్యుడు రామచందర్ మరణించడంతో అతని కుటుంబానికి సంఘం ద్వారా ఎల్ఐసీ ఇన్సూరెన్స్ డబ్బులు రూ.50 వేల, కొంపల్లికి చెందిన సంఘ సభ్యుడు శంకర్ రెడ్డి కుటుంబానికి రూ.50 వేలు ఇచ్చేందుకు తీర్మానించినారు. ప్రభుత్వ స్కూల్ ప్రాథమిక పాఠశాలలో సంఘ సొంత నిధులతో రెండు కంప్యూటర్లు పంపిణీ చేశారు. సమావేశంలో సంఘ డైరెక్టర్లు రవీందర్ రెడ్డి, మధుసూదన్, సత్యనారాయణ, మల్లేష్, కృష్ణయాదవ్, నరేందర్, శ్రీనివాస్, మధుసూదన్, జయ నాగమణి, సావిత్రి, మదన్ రావు, సత్యనారాయణ, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి : సీపీఎం



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

నిజాంపేట్: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రగతినగర్, నిజాంపేట్, బాచుపల్లి రెవెన్యూ డివిజన్స్‌లో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించి కమిషనర్ సాబేర్ అలీకి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బి.వెంకటరామయ్య మాట్లాడుతూ.. ప్రగతినగర్ 3వ డివిజన్ పరిధిలో మంచినీరు సమస్యను, ప్రగతినగర్‌లో బస్ షెల్టర్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలన్నారు. రాజీవ్ గృహకల్పలో పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని, ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అంబేడ్కర్ కాలనీ శ్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సంతోష్, ఎం.చంద్రశేఖర్, బాల వెంకటేశ్వరరావు, ఎస్.బాలాపీరు, వెంకటేశ్వరరావు, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి



కార్పొరేటర్ జగన్‌ను సన్మానిస్తున్న కాలనీవాసులు

జగద్గిరిగుట్ట: డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని కార్పొరేటర్ జగన్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ కునమాలక్ష్మి నగర్, రాజీవ్ గృహకల్ప సముదాయంలో గల బతుకమ్మ కుంటలో విద్యుత్ దీపాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బతుకమ్మ కుంట ప్రాంతంలో విద్యుత్ దీపాలు పనిచేయడం లేదని స్థానికులు ఫిర్యాదు చేయడంతో వెంటనే విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గుంజ మహంకాళి, వెంకటేష్, రాజీవ్ గృహకల్ప మాజీ అధ్యక్షుడు ప్రభాకర్, రాజు, హనుమంతు, గిరిబాబు, శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

'మహీంద్రా'లో సాంస్కృతిక చైతన్యం

రూట్ పేరుతో సరికొత్త ఈవెంట్‌కు నాంది



సుభాష్‌నగర్: భారతీయ సంగీత సంప్రదాయాలు, జానపద కళలు, శాస్త్రీయ సంగీతం బావి తరాలకు అందించడమే లక్ష్యంగా బహదూర్‌పల్లిలోని మహీంద్రా విశ్వవిద్యాలయంలో సరికొత్త ఈవెంట్‌కు నాంది పలికారు. ఈ కళలను భవిష్యత్ తరాలకు సరికొత్తగా పరిచయం చేసేందుకు 'రూట్స్ ఎట్ మహీంద్రా యూనివర్సిటీ' పేరుతో ఈ కర్టెన్ రైజర్ ఈవెంట్‌ను గురువారం యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ యజులు మేడూరి మాట్లాడుతూ.. నవంబర్‌లో ఈ గ్రాండ్ ఈవెంట్ నిర్వహించనున్నామని తెలిపారు. విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయడం, భవిష్యత్ దృష్టి కోణం తమ లక్ష్యమన్నారు. ఆ దిశలో రూట్స్ ఉత్సవం విద్యార్థులకు మరచిపోయిన కళలను ముందుకు తీసుకెళ్లే అద్భుతమైన అవకాశాన్ని ఇస్తోందన్నారు.

పట్ట పగలూ వెలుగులే!



నిజాంపేట్: భవిష్యత్ తరాల కోసం విద్యుత్‌ను పొదుపు చేయాలని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అధికారుల తీరు అందుకు విరుద్ధంగా ఉంది. గురువారం విజయపురి కాలనీ, ఆకృతి మాన్షన్ ఎదురుగా ఉన్న రోడ్డుపై మధ్యాహ్నం 2 గంటలు దాటినా స్ట్రీట్ లైట్లు వెలుగుతూనే ఉన్నాయి. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి స్ట్రీట్ లైట్లను నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

రెండు నెలలుగా వెలగని వీధిలైట్లు



సుభాష్‌నగర్: వీధి దీపాలు వెలగక చిమ్మ చీకట్లో గడపాల్సి వస్తోందని దుండిగల్ మున్సిపల్ బహదూర్‌పల్లి 15వ వార్డు వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు నెలలుగా విద్యుత్ స్తంభాలకు ఉన్న వీధి దీపాలు వెలగడం లేదని, దీంతో రాత్రైతే చిమ్మచీకటి అలుముకుంటోందన్నారు. మహిళలు, వృద్ధులు చీకటిలో బయటకు వెళ్లేందుకు జంకుతున్నారని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

1న ఉపాధ్యాయుల చలో ఇందిరాపార్కు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూ టీఎస్ సభ్యులు

జగద్గిరిగుట్ట: పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తు 1న ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షులు ఎస్. సుభాష్, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి అన్నారు. గురువారం జగద్గిరినగర్, షాపూర్ నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ధర్నా వాల్‌పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ధర్నాకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున కదలాలన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, త్రివేణి, శ్రీనివాస్ రెడ్డి, జ్యోతి, జగదీశ్ కుమార్, రమేష్ రెడ్డి, దస్తయ్య, వసంత, మురళి, భాస్కర్ పాల్గొన్నారు.

వైభవంగా పునఃప్రతిష్ఠ మహోత్సవం



నిజాంపేట్: నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ గోకరాజు రంగరాజు కాలేజీ రోడ్డులో శ్రీపాత పెద్దమ్మ దేవాలయ పునః ప్రతిష్ఠ మహోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మేయర్ నీలాగోపాల్‌రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, అయ్యప్ప స్వామి ఆలయ చైర్మన్ కొలన్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సురేష్‌రెడ్డి, బొబ్రాదేవి చందు, ఆవుల పావని, మాజీ కో ఆప్షన్ సభ్యులు తల్లారి వీరేష్, శ్రీపాత పెద్దమ్మ దేవాలయ ప్రెసిడెంట్ కొలన్ జనార్దన్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కొలన్ జయరాంరెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ రాజమోహన్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ కొలన్ ప్రతాప్‌రెడ్డి, ట్రెజరర్ కొలన్ విజయలక్ష్మి ల్గొన్నారు.

ఎస్ఎఫ్‌సీ స్థలంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత



సుభాష్‌నగర్: గాజులరామారం డివిజన్ గాలి పోచమ్మ బస్తీలో సర్వే నంబర్ 307 ఎస్ఎఫ్‌సీ స్థలంలో వెలిసిన నిర్మాణాలను గురువారం రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. స్థానికంగా సర్వే నంబర్ 307 గాలి పోచమ్మ బస్తీని ఆనుకొని రెండు, మూడు రోజుల నుంచి పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టారని సమాచారం అందడంతో తహసీల్దార్ సుజాత, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గులాం కలీం నేతృత్వంలో జగద్గిరిగుట్ట పోలీసుల బందోబస్తు మధ్య అక్కడికి వెళ్లారు. ముందుగా గదులలో ఉన్న వారిని పోలీసుల సహాయంతో బయటకు పంపించి సామాగ్రిని ఖాళీ చేశారు. అనంతరం జేసీబీతో 15 గదులను, 5 బేస్‌మెంట్లను కూల్చివేశారు. కూలుస్తున్న సమయంలో అధికారులతో వాగ్వాదం జరిగింది. తమ ఇళ్లను ఎందుకు కూల్చుతున్నారని స్థానికులు ప్రశ్నించారు. పోలీసులు వారిని బలవంతంగా అక్కడి నుంచి తరలించడంతో ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు గదులను కూల్చివేశారు.

మండపాలకు విద్యుత్ కనెక్షన్ కోసం సంప్రదించాలి

కుత్బుల్లాపూర్: వినాయ మండప నిర్వాహకులు విద్యుత్ కనెక్షన్‌లు పొందేందుకు తమ సిబ్బందిని సంప్రదించాలని టీజీఎస్‌పీడీసీఎల్ పేట్‌బషీరాబాద్ అసిస్టెంట్ ఇంజినీర్ గురువారం ఓ ప్రకటనలో కోరారు. ఆయా ప్రాంతాల వారీగా తమ సిబ్బందిని స్పందించి విద్యుత్ కనెక్షన్‌లు పొందాలని మండపాల నిర్వాహకులను కోరారు. లైన్ ఇన్‌స్పెక్టర్ చిలకయ్య (9951873462), సిబ్బంది నాగరాజు (70950484680)- గ్రీన్ పార్కు, వేంకటేశ్వర కాలనీ, శ్వేత ఆర్యన్, జెడ్ఆర్ ఐవరీ టవర్స్, లైన్ ఇన్‌స్పెక్టర్ చిలకయ్య (9951873462), సిబ్బంది రామారావు (9849410694) లక్ష్మీగంగా ఎన్‌క్లేవ్, శాంతాశ్రీరామ్, దండమూడి ఎన్‌క్లేవ్, ఎన్‌సీఎల్ హోమ్స్, ఎన్‌సీఎల్ సింధు. లైన్ ఇన్‌స్పెక్టర్ బాబు సింగ్(8712472611), సిబ్బంది రమేష్‌రెడ్డి (9010055117) బ్యాంక్ కాలనీ, రాఘవేంద్ర కాలనీ, వేంకటేశ్వర కాలనీ ఈస్ట్, హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీ, ఎం.ఎస్‌రెడ్డినగర్ ఈస్ట్. లైన్ ఇన్‌స్పెక్టర్ బాబు సింగ్(8712472611), సిబ్బంది రవికుమార్ (9848814685) వేంకటేశ్వర కాలనీ, ఎం.ఎస్.రెడ్డి నగర్, సాయిబాబానగర్, ఎం.ఎస్.రెడ్డినగర్ కమాన్ రైట్. లైన్ ఇన్‌స్పెక్టర్ చిలకయ్య (9951873462), సిబ్బంది సత్యనారాయణ (900079615) గాయత్రీనగర్, జీకే నగర్, జీడిమెట్ల పైపులైన్ రోడ్డు, గోదావరి హోమ్స్. లైన్ ఇన్‌స్పెక్టర్ చిలకయ్య (9951873462), సిబ్బంది సతీష్ (7032332352) జయరామ్‌నగర్, శ్రీకృష్ణనగర్, శ్రీగణేష్ కాలనీ, రుక్మిణి ఎస్టేట్స్. లైన్ ఇన్‌స్పెక్టర్ చిలకయ్య (9951873462), సిబ్బంది శ్రీకాంత్‌నాయక్ (9550596572) జీడిమెట్ల గ్రామం, జీడిమెట్ల లిటిల్‌లిల్లీ స్కూల్ ఏరియా, ప్రభుత్వ పాఠశాల ఏరియా. లైన్ ఇన్‌స్పెక్టర్ బాబు సింగ్(8712472611), సిబ్బంది శ్రీకాంత్‌బాబు (9290460218) నాగులకుంట, వాజ్‌పేయ్‌నగర్, పద్మానగర్-2, వాజ్‌పేయ్‌నగర్-1, పద్మానగర్ ఫేజ్-2. లైన్ ఇన్‌స్పెక్టర్ బాబు సింగ్(8712472611), సిబ్బంది శ్రీశైలం (9951499064) అంగడిపేట, కాంటన్ పార్కు, ఎన్‌సీఎల్ కాలనీ. లైన్ ఇన్‌స్పెక్టర్ బాబు సింగ్(8712472611), సిబ్బంది సుధాకర్ (9581232904) మీనాక్షి ఎస్టేట్స్, స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీ, రామరాజునగర్. ఇన్‌స్పెక్టర్ చిలకయ్య (9951873462), సిబ్బంది వంశీ (8688312814) వెన్నెలగడ్డ, వసుధ అపార్ట్‌మెంట్స్, దుర్గా ఎస్టేట్స్, భజరంగ్ హిల్స్‌లలో మండప నిర్వాహకులు అధికారులను సంప్రదించాలన్నారు.

గాంధీనగర్ ఇండస్ట్రియల్ చైర్మన్‌కు సన్మానం



రంగారెడ్డినగర్: గాంధీనగర్ ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ చైర్మన్‌గా ఎన్నికైన స్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్‌లను గురువారం స్వామి వివేకానంద యువజన సంఘం సభ్యులు సన్మానించారు. సంఘం అధ్యక్షుడు జల్దా లక్ష్మీనాథ్ మాట్లాడుతూ.. ఇండస్ట్రియల్ ఏరియాను ఆనుకుని ఉన్న గాంధీనగర్, వెంకట్రామిరెడ్డినగర్, సంజీవ్ గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పారిశ్రామికవాడ ప్రాంతం నూతన కమిటీ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తిమ్మయ్య, నవీన్, శ్రీధర్, దత్తు, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

కాలుష్య రహిత సమాజాన్ని అందిద్దాం



మొక్కలు అందజేస్తున్న లాలయ్య

నిజాంపేట్: భవిష్యత్ తరాలకు కాలుష్యరహిత సమాజాన్ని అందించడం మనందరి కర్తవ్యంగా భావించాలని నిజాంపేట్ జర్నలిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కర్ల లాలయ్య అన్నారు. గురువారం నిజాంపేట్ నగరపాలక సంస్థ చేపట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా జర్నలిస్ట్ కాలనీలో మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీ వాసులకు వివిధ రకాల పూలు, పండ్లతో పాటు పలు జాతుల మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.